మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

ఆదివారం 24 డిసెంబర్ 2023 | పేజీలు 8


## క్రషర్ మిషన్ ద్వారా మా పంటలకు, మాకు హానీ ఉంది



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** చౌడూరు గ్రామ శివారులో ఏర్పాటు చేసే క్రషర్ మిషన్ ప్రక్కనే నా పొలం 352 సర్వే నం బర్ లో మూడున్నర ఎకరాల పొలం ఉంది క్రషర్ మిషన్ ఏర్పాటు చేసిన తర్వాత అక్కడ పేలు ళ్ళ ద్వారా మేము ఇబ్బందులు ఎదుర్కొం టాము.అక్కడి నుండి వెలువడే దుమ్ము ధూళి నుండి మా పంటలకు హానీ కలుగుతుంది అని చౌడూర్ గ్రామ రైతు నీలి పోచయ్య తెలిపారు.నాతో పాటు చు ట్టుపక్కల ఉన్న రైతులు ప్రజలు తీవ్ర ఇబ్బందుల్లో పడే అవకా శాలు ఉన్నాయి. క్రషర్ మిషన్ అనుమతులు మంజూరు చేసే అధికారులు రైతులతో అభిప్రాయాలు స్వీకరించాలి. చౌడూర్ గ్రామ రైతు రాపోలు భీమయ్య, నీలి పోచయ్య.





# దివ్యాంగుల పెన్షన్లు పెంచి అండగా ఉంటాం

### - వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి - వైకల్యం ప్రతిభకు అడ్డు కాకూడదు : కలెక్టర్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** దివ్యాంగుల పెన్షన్లు పెంచి ఆర్థికతోడుబాటుకు అండగా ఉంటామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు.శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయంలోని ప్రజావాణి మందిరంలో వనపర్తి జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం వేడుకలను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్ల వేళాల అండగా ఉంటానని ఆయన చెప్పారు. అంతర్జాతీయ దివ్యాం గుల దినోత్సవ వేడుకలలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. దివ్యంగులు గొప్ప మనసున్న కష్టజీవులన్నారు. పెండింగ్ లో



ఉన్న దివ్యాంగుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని అన్నారు. ప్రభుత్వం దివ్యంగుల పెన్షన్ పెంచబోతుందని అన్నారు. వనపర్తిలో దివ్యాంగుల అసోసియేషన్ కు స్థలం కేటాయింపు చేస్తాం అని అన్నారు. వనపర్తి ప్రజా భవన్ లో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటాని తమ సమస్యల పరిష్కారం కోసం ఎవరైనా రావచ్చని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం వేడుకల్లో మాట్లాడుతూ దివ్యాంగులు తమ నైపుణ్యంతో అన్ని రంగాలలో ప్రతిభను చాటుతున్నారన్నారు. వైకల్యం ప్రతిభకు అడ్డు కాకూడదని, దివ్యాంగులు సహితం నిరంతర శ్రమతో అద్భుతాలు సృష్టిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వ పరంగా అందుతున్న సంక్షేమ పథకాలు దివ్యాంగులకు చేరేలా అన్ని చర్యలు చేపడుతున్నామని సూచించారు. వనపర్తి జిల్లా కలెక్టరేట్లో నిర్వహిస్తున్న ప్రజావాణిలో దివ్యాంగుల సమస్యలపై మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని మీ సమస్యలు ఏమైనా ఉన్న తెలియజేయవచ్చని సూచించారు. దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో సమస్యలను అధిగమిస్తూ లక్ష్యాలను సాధించాలన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల కార్యక్రమం లో పాల్గన్న ఎమ్మెల్యే, కలెక్టర్ తదితరులు. అనంతరం దివ్యంగుల క్రీడాల్లో విజేతలకు ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి,కలెక్టర్ బహుమతులను అందజేసి వారిని అభినందించారు. జూపల్లి వెంకట కృష్ణ అనే దివ్యంగులు తనకు చేతి చంక కర్ర లేక నడవలేక తీవ్ర ఇబ్బంది పడుతున్నారని తన సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ దృష్టికి తేగా వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ డి డబ్ల్యు ఓ

మిగతా 2లో

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్నలకు అండ

### - జాతీయ రైతు దినోత్సవ సందర్భంగా అరక కట్టిన ఆశాదీప్ రెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్నలకు అండగా ఉందని, రైతు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ఆశాదీప్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని తాంద్ర గ్రామంలో జాతీయ రైతు దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆశాదీప్ రెడ్డి రైతన్నలకు జాతీయ రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం వ్యవసాయ పొలంలో కాడెద్దులతో అరక కట్టారు, రైతుల కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు, రైతు పదివేలు భూమిలోకి వెళ్తేనే మన ఐదు వేళ్ళు నోట్లోకి వెళ్తాయని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు, రైతులతో కలిసి వనభోజనం చేశారు, రైతు రాజ్యం వచ్చిందని రైతన్నలు ఎవరు అధర్య పడొద్దని భరోసా కల్పించారు, రైతు సంక్షేమం, అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఈ ప్రాంత వాసి కావడంతో మన సమస్యలు సత్వరమే పరిష్కరించుకోవచ్చని చెప్పారు, ఈ కార్యక్రమంలో అశోక్, మహేష్, పరశురాములు, బాలస్వామి, లాలు, కృష్ణయ్య, హరీష్, గ్రామ రైతన్నలు తదితరులు ఉన్నారు.





# అర్‌టీసి కార్గో సేవల్లో గందరగోళం

### - సెల్‌ఫోన్ కిట్లు మాయం
### - లబోదిబో మంటున్న వినియోగదారులు
### - ఏడాదిగా కొనసాగుతున్న సిబ్బంది నిర్లక్ష్యం

**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** ప్రైవేట్ కొరియర్లను వద్దనుకొని ఆర్‌టిసిపై ఉన్న నమ్మకంతో కార్గో ద్వారా సర్వీస్ పొందాలని వినియోగదారులు తీర కార్గో అధికారుల నిర్లక్ష్యంతో తీవ్రంగా నష్టపోతున్నారు. మహబూబ్‌నగర్ కొత్తబస్టాండ్ ఆవరణలో ఉన్న కార్గో సెంటర్ ద్వారా వివిధ ప్రాంతాలకు చేరాల్సిన వివిధ రకాల వస్తువులు సరుకులు తరచూ మాయం అవుతుండడంతో వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సుదూర ప్రాంతాల నుండి కార్గో బస్సుల ద్వారా వచ్చే పార్సిల్స్‌లో ముఖ్యంగా సెల్‌ఫోన్ కిట్లు మాయమవుతుండడం విశేషం. వేలాది రూపాయల విలువైన సెల్‌ఫోన్లు పార్సిల్స్ గమ్యం చేరకపోవడంతో బాదితులు లబోదిబో మంటున్నారు. శనివారం అనేక మంది బాధితులు సెల్‌ఫోన్ వ్యాపార్థులతో కలిసి కార్గో సెంటర్ వద్ద ఆందోళనకు దిగారు. పార్సిల్స్ మాయమవుతున్నాయని సెంటర్ వద్ద సిబ్బందితో గొడవకు దిగారు. ఇంకా రెండు రోజులు తరువాత వస్తాయి, ఇంకా రాలేదు అనే సమాధానాలతో చిర్రెత్తికొచ్చిన బాధితులు అధికార్ల నిర్లక్ష్యంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా అక్కడ కొద్దిసేపు గంధరగోళం నెలకొంది. ఏం చేసుకుంటారో చేసుకోండి, పోలీసులకు ఫిర్యాదు చేసుకోండి. మా దగ్గర పార్సిల్స్ రాలేదు అంటు కార్గో సిబ్బంది సమాధానం చెబుతుండడం విశేషం.

# సర్వపాపహరణం.. ఉత్తర ద్వార దర్శనం

### - శ్రీ కురుమతి స్వామిని దర్శించుకున్న డీఐజీ
### - ఉత్తర ద్వారం నుంచి స్వామి దర్శించుకున్న భక్తులు



**చిన్నచింతకుంట, మేజర్ న్యూస్,** ముక్కోటి ఏకాదశి పర్వదినాన పురస్కరించుకుని మండలంలోని అమ్మాపూర్ గ్రామ సమీపం లోని దేవరగట్టు లోని కాంచన గుహలో వెలసిన శ్రీ కురుమూర్తి స్వామిని ఉత్తర ద్వారం నుంచి భక్తులు దర్శించుకున్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా దేవస్థానం ఆధ్వర్యంలో స్వామివారి ప్రధానాలయంలో ప్రత్యేకంగా ఉత్తర ద్వారం నుంచి స్వామివారిని దర్శించుకున్నారు. ఉత్తర ద్వారా దర్శనం సర్వపాపహరణం అంటూ భక్తులు విశ్వసిస్తారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉత్తర ద్వారం ఏర్పాటుతోపాటు స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఉంచి వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శించుకునేందుకు భక్తులు పోటీపడ్డారు. శ్రీ కురుమతి స్వామిని దర్శించుకున్న డీఐజీ : ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని జోగులాంబ జోన్ డిఐజి ఎల్. ఎస్. చౌహన్ ఉత్తర ద్వారం నుంచి శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకున్నారు. అంతకుముందు కొండపైగల ముఖ ద్వారం వద్దకు రాగానే ఆలయ మర్యాదలు భాగంగా డీఐజీకి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి ప్రధాన ఆలయంలో ఏర్పాటుచేసిన ఉత్తర ద్వారం నుంచి స్వామివారిని దర్శించుకున్నారు. అక్కడ వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం డిఐజి చౌహన్ కు అర్చకులు శాలువాతో సత్కరించి ఆశీర్వచనాలు ఇచ్చారు. ఆలయ విశిష్టతను వివరించారు. డీఐజీ వెంట ఎస్సై ఆర్. శేఖర్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



## దివ్యాంగుల పెన్షన్లు పెంచి అండగా ఉంటాం

(మొదటి పేజీ తరువాయి)

రామామహేశ్వర్ రెడ్డిని పిలిపించి తక్షణమే తనకు చంక కర్రలను ఇవ్వాలని ఆదేశాలు జారీ చేయగా వెంటనే చంక కర్రలను అందజేశారు. అక్కడే ఉన్న ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ తన ఆరోగ్యం కోసం మెరుగైన చికిత్స అందేలా చూస్తామని దివ్యాంగులు వెంకట కృష్ణకు భరోసాను కల్పించారు. దివ్యాంగులు ఎమ్మెల్యే మేఘారెడ్డి కి, జిల్లా కలెక్టర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, వనపర్తి ఎంపీపీ కిచ్చా రెడ్డి, డి డబ్ల్యు ఓ రామా మహేశ్వర్ రెడ్డి, మహిళా శిశు సంక్షేమ స్టాండింగ్ కమిటీ చైర్మన్, సభ్యులు, వెంకటరమణమ్మ, రాజేంద్రప్రసాద్, డి ఆర్ డి ఓ నరసింహులు, అడిషనల్ డిఆర్డిఓ రేణుక, కౌన్సిలర్లు, జిల్లా అధికారులు దివ్యాంగులు పాల్గొన్నారు.

## క్రిస్ మస్ కిట్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి



**నారాయణపేట, మేజర్ న్యూస్:** నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎంబీ చర్చ్ లో శనివారం రాత్రి క్రైస్తవులకు నారాయణ పేట శాసన సభ్యురాలు డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి క్రిస్ మస్ కిట్ల ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శాసన సభ్యురాలు డా.పర్నికారెడ్డి మాట్లాడుతూ క్రిస్మస్ అంటేనే పెద్ద సంతోషకరమైన పండగ అన్నారు. చిన్నప్పుడు తాను కూడా క్రిస్ మస్ పండగ కోసం క్రిస్ మస్ ట్రీని ఎంతో అందంగా అలంకరించి ఆనందించేవారిమని తెలిపారు. ఎవరి ఏ సమస్య వచ్చినా నేరుగా తనను కలిసి చెప్పాలన్నారు. మీ అందరికీ నేను ఉన్నానంటూ ఆమె భరోసా కల్పించారు. అనంతరం ఫాస్టర్, క్రిస్ మస్ తాత, క్రైస్తవులతో కలిసి శాసన సభ్యురాలు క్రిస్మస్ కేకును కట్ చేశారు. కాగా చర్చి తరపున శాసన సభ్యురాలిని సువిశేషమ్మ, ఫాస్టర్ పూల మాల, శాలువాతో సన్మానించారు. సిపిఓ గోవింద రాజన్, ఆ వార్డు కౌన్సిలర్ మహేష్, ఏడో వార్డు కౌన్సిలర్ సలీం,ఫాస్టర్, ఎంబీ చర్చి సభ్యులు రత్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవ సోదరులకు దుస్తుల పంపిణీ
### - ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** ఏసుక్రీస్తు బోధనలు మానవాళికి ఎంతో ఆదర్శనీయమని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రిస్మస్ వేడుకలకు శనివారం జడ్పీ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తుందని ఆయన తెలిపారు. తెలంగాణలో అధికారంలోకి రాగానే రెండు రోజులలో ఎన్నికల్లో ప్రకటించిన 6 గ్యారంటీలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద పది లక్షలతో కార్పొరేట్ వైద్యం అందించే పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు.ఈ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం మనీ ప్రజా సంక్షేమానికై సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం క్రిస్టియన్ల అభివృద్ధికై ప్రత్యేక కృషి చేస్తుందని, చర్చిల్లోని పాస్టర్లకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కృషి చేస్తుందన్నారు .నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ అదే విధంగా నన్ను శాసనసభ్యులుగా గెలిపించిన భగవంతునికి కృతజ్ఞుడిగా ఉంటానన్నారు.కరుణ, ప్రేమ తోనే సన్మార్గంలో నడవాలని యేసుక్రీస్తు బోధించారని ఆ బోధనలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని జెడ్పి చైర్ పర్సన్ స్వర్ణమ్మ అన్నారు.అనంతరం క్రిస్మస్ కేకును కట్ చేసి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.క్రైస్తవ సోదరులకు దుస్తులను అందజేశారు.అనంతరం ప్రేమ విందును ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమంలో విండో చైర్మన్ సురేందర్ రెడ్డి, ఎంపీటీసీలు ఉషారాణి ప్రేమ్ కుమార్, నెల్సన్, స్వప్న శివకుమార్, నెల్లికొండి సర్పంచ్ వెంకటేష్, కోఆప్షన్ మహమూద్, మాజీ కోఆప్షన్ జి జి పౌలు, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఎంఈఓ లక్ష్మణ్ సింగ్, పార్టీ నాయకులు విజయ సారథి రెడ్డి, వెంకటేష్, శ్యాంసోన్, ప్రతాప్, గుండన్న, ఆయా గ్రామాల పాస్టర్లు, క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

# యువత శక్తి ముందు ఏశక్తి సాటి రాదు..

### - వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి - యువజనోత్సవాలు యువతలో స్ఫూర్తి నింపాలి : కలెక్టర్





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** యువత శక్తి ముందు ఏశక్తి సాటి రాదని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు అన్నారు అన్నారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలోని ఆడిటోరియంలో వనపర్తి జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యువజనోత్సవాలను వనపర్తి ఎమ్మెల్యే తూడి మెఘారెడ్డితో కలిసి ప్రారంభించిన వనపర్తి జిల్లా కలెక్టర్ తేజ నందలాల్ పవార్. ఈ సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ యువత శక్తి ముందు ఏ శక్తి సాటి రాలేదని, యువత కష్టపడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద స్ఫూర్తితో విద్యార్థులు ఏకాగ్రతతో చదువుకొని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకొని వనపర్తి జిల్లాకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన పిలుపు నిచ్చారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ యువజన ఉత్సవాల్లో భాగంగా వివిధ కళా రంగాలలో విద్యార్థుల కోసం చేపడుతున్న పోటీలలో విద్యార్థులు ప్రతిభను కనబడచాలని ఆయన సూచించారు. యువత ఉక్కు సంకల్పంతో లక్ష్యాలను అధిరోహించాలన్నారు. 'వంద మంది యువకులును నాకు ఇవండీ'... దేశంలో నేను క్రాంతి తీసుకోవస్తాను అన్న వివేకానందుడి మాటలను జిల్లా కలెక్టర్ గుర్తు చేస్తూ యువతలో స్ఫూర్తి నింపారు. యువత, విద్యార్థులు స్వామి వివేకానంద చూపిన మార్గాలకు అనుగుణంగా జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి సేవ చేయాలన్నారు. విద్యార్థులు తమ మేధాశక్తి ని ఉపయోగించి ఉన్నత స్థాయిలో రావాలని, యువతలో ఉన్న శక్తి ని వెలికి తీసి నైపుణ్యంతో ప్రతిభ చాటాలని సూచించారు. వనపర్తిలో యువజనోత్సవాలను చేపట్టిన అధికారులను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభినందించారు. అనంతరం విద్యార్థులు జానపద కళా రంగ ప్రదర్శన కార్యక్రమాలను చేపట్టారు. యువజన ఉత్సవాలలో జానపద నృత్యము, జానపద గేయం, కథా రచన, డెకరేషన్, పోస్టర్ మేకింగ్, ఫోటోగ్రఫీ పోటీలను నిర్వహించారు. యువజన ఉత్సవాల్లో నిర్వహించిన కళారంగ పోటీలలో 200 మంది విద్యార్థులు పాల్గొన్నారని ఆయన తెలిపారు. విజేతలకు వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ సంచిత గంగ్వార్ బహుమతులను ప్రధానం చేసి అభినందించారు. మొదటి బహుమతి పొందిన విజేతలను రాష్ట్రస్థాయి యువజన ఉత్సవాల్లో పాల్గొనడానికి పంపుతామని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సుధీర్ రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, వనపర్తి మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, వనపర్తి ఎంపీపీ కిచ్చా రెడ్డి, యువజన, క్రీడల శాఖ అధికారి సుధీర్ రెడ్డి, కౌన్సిలర్లు, జిల్లా అధికారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన వైష్ణవ ఆలయాలు

### - శ్రీపురం శ్రీ రంగనాయక స్వామి వారిని ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకున్న జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్, మహేశ్వరి దంపతులు



**నాగర్ కర్నూల్, మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూలు జిల్లా అంతటా వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని భక్తులు శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శ్రీవైష్ణ వాలయాల్లో స్వామి వారిని ఉత్తర ద్వారం గుండా భక్తులు దర్శించుకున్నారు. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాల్లో వైకుంఠ ద్వార దర్శనం కోసం బారులు తీరారు. నాగర్ కర్నూల్ జిల్లాలోనే అత్యంత పురాతరమైన వైష్ణ ఆలయాల్లో ఒకటైన శ్రీపురం శ్రీ రంగనాయక స్వామి ఆలయంలో స్వామివారిని ప్రత్యేక వాహనంపై ఉత్తర ద్వారం నుంచి బయలుదేరి గ్రామ పురవీధుల గుండా భక్తులకు దర్శన భాగ్యాన్ని అందించారు. స్వామి ఊరేగింపు భక్తుల భజనలు, కోలాటాలతో సాగింది. ఉదయం నుంచి ప్రారంభమైన దర్శనాలు భక్తుల రద్దీతో సాగాయి. పలు ఆలయాల్లో అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు, పారాయణాలు జరిగాయి. వైకుంఠ ఏకాదశి పర్వదినాన ఉత్తర ద్వారం ద్వారా స్వామిని దర్శించుకోవడం మహద్భాగ్యంగా భావించిన నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్, సతీమణి మహేశ్వరి, కుమారుడు ఇషాన్ అథరు కుటుంబ సమేతంగా శ్రీపురం శ్రీ రంగనాయక స్వామి వారి ఊరేగింపు సేవలో పాల్గొని, ఉత్తర ద్వారం దర్శనం గుండా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కలెక్టర్ కుటుంబ సభ్యులను పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ చైర్మన్ కూచుకుళ్ళ నరసింహారెడ్డి, కార్యదర్శి గంధం ప్రసాద్, అర్చకులు గ్రామ సర్పంచ్ తదితరులు పూజా కార్యక్రమంలో ఉన్నారు. అర్చకులు అభిషేకాలు అర్చన తదితర కార్యక్రమాలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసి కలెక్టర్ కుటుంబ సభ్యులకు ఆశీర్వాదాలు ఇచ్చారు. పాలెం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జిల్లా మత్స్యశాఖ అధికారి డాక్టర్ లక్ష్మప్ప స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఉత్తరద్వారము ద్వారా వారి శ్రీ స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు





**గద్వాల మేజర్ న్యూస్ :** మల్దకల్ మండల కేంద్రంలో వెలసిన శ్రీశ్రీశ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో శనివారం ముక్కోటి వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీ స్వామి వారిని ఎమ్మెల్యే మాతృమూర్తి రేవతమ్మ, ఎమ్మెల్యే దంపతులు బండ్ల జ్యోతి కృష్ణమోహన్ రెడ్డి ఉత్తర ద్వార దర్శనం చేశారు. ఈ సందర్భంగా గద్వాల నియోజకవర్గ ప్రజలకు ముక్కోటి వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలను ఎమ్మెల్యే తెలియజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కొత్త సంవత్సరం ప్రజలందరికీ ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో సిరిసంపదలతో అన్ని రంగాల ప్రజలు అభివృద్ధి చెందే విధంగా స్వామి వారి ఆశీస్సులు ఉండాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుని కోరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజారెడ్డి, ఆలయ వ్యవస్థాపక చైర్మన్ ప్రహ్లాద రావు, మండలం పార్టీ అధ్యక్షులు వెంకటన్న, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నరేందర్ మధు నాయకి, నరసింహారెడ్డి, పరశురాముడు, చందు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాసవిమాత దేవాలయంలో ప్రత్యేక దర్శనం చేసుకున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మక్తల్, రూరల్ మేజర్ న్యూస్:** మక్తల్ పట్టణంలో వెలిసిన శ్రీ వాసవి కన్యాకపరమేశ్వరి దేవాలయంలో వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని జనార్ధన స్వామికి అర్చకులు గూర చారి ప్రత్యేక అలంకరణ చేసి, స్వామివారికి ఏకాంత సేవ, సుప్రభాత సేవ, తర్వాత ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి దంపతులు ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు మక్తల్ మరియు పరిసర గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున స్వామిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు, ముక్కోటి ఏకాదశి నాడు ఉపవాసం ఉండి స్వామిని దర్శించుకుంటే తమ కోరికలు నెరవేరుస్తారని నమ్మకం, గత ఆరు సంవత్సరాల నుంచి ఇక్కడ ఆలయ కమిటీ సభ్యులు జనార్ధన స్వామిని ఉత్తర ద్వారం గుండా దర్శనం చేసుకునే విధంగా, పూలు, డెకరేషన్తో సర్వాంగ సుందరంగా ఆలయాన్ని అలంకరించారు, సాయంత్రం స్వామి వారి రథోత్సవం, పల్లకి సేవ నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం, మహిళా సంఘం, యువజన సంఘం,వాసవి వనిత క్లబ్ సభ్యులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## రీచ్ ఫర్ ద బ్లైండ్ ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థకు ఆర్థిక సహాయం చేసిన న్యూ కాకతీయ పాఠశాల విద్యార్థులు



**అయిజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా ఐజ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న న్యూ కాకతీయ మెమోరియల్ పాఠశాల నందు రీచ్ ఫర్ ద బ్లైండ్ ఫౌండేషన్ అను సేవా సంస్థకు న్యూ కాకతీయ మెమోరియల్ పాఠశాల విద్యార్థులు ఆర్థిక సహాయం చేసారు ఈ సందర్భంగా కరస్పాండెంట్ టి రవికుమార్ మాట్లాడుతూ మా పాటశాల ఆధ్వర్యంలో ప్రోగ్రాం నిర్వహించి అందులో భాగంగా విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు తమ వంతు సహాయం చేయడం జరిగింది. మొత్తం అమౌంట్ పదివేల రూపాయలు ఈ సంస్థకు అందివ్వడం జరిగింది.అనంతరం కరస్పాండెంట్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు సమాజంలో అసహాయ స్థితిలో ఉన్న అందులకు మీరు చేసిన సహాయం ఎంతో గొప్పదని మీరు జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరుతూ ఇటువంటి మంచి కార్యక్రమాలకు ఎల్లవేళలా మీరు కృషి చేయాలని ప్రతి ఒక్కరికి చేయూతనివ్వాలని ఆశిస్తూ ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అంశంతో మీరు చేసే సహాయం ఎంతో గొప్పదని తెలుపుతూ విద్యార్థులను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ సభ్యులతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.

## చాగాపురం రైతు వేదికలో జాతీయ రైతు దినోత్సవం



**ఇటిక్యాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా ఇటిక్యాల మండలం చాగాపురం గ్రామంలో శనివారంజాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని చాగాపురం రైతు వేదిక నందు సమావేశాన్ని వ్యవసాయ విస్తరణ అధికారి భరత్ ఆధ్వర్యంలోఏర్పాటు చేసుకుని వ్యవసాయంలో నూతన సాంకేతిక పద్ధతులను రైతులు తెలియజేస్తూ అదేవిధంగా గత ఏడాది మిరప పంటలు ఎందు తక్కువ పెట్టుబడితో అధిక లాభాన్ని సంపాదించిన బోయ రామకృష్ణ చాగాపురం గ్రామంఉత్తమ రైతు గా ఎన్నుకుని ఆ రైతుకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మరియు గ్రామంలో రైతులు ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సంస్థ అధ్వర్యంలో బీద ముస్లిం ప్రజలకు బ్లాంకిట్స్ పంపిణీ

## - ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణ పేట మేజర్, న్యూస్ :** కేంద్రంలో మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బిధ ముస్లిం ప్రజలకు బ్లాంకెట్స్ పంపిణీ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ముఖ్యఅతిథిగా హాజరై పేద ప్రజలకు బ్లాంకెట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎంపీజే సంస్థ చేసే సేవలను అభినందించి, మానవసేవే మాధవసేవ అని ప్రతి ఒక్కరు సేవాగుణం కలిగి ఉండాలని సాధ్యమైనంతవరకు సమాజ సేవ చేయాలని తెలిపారు. సమాజంలో బీదవారు అనే ఆలోచన మన మనసు నుండి తీసివేయాలని అలా అనుకున్నప్పుడే మనం ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి చేరుకోగలుగుతామని సమాజంలో మనకు అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని కష్టపడి పని చేయాలని తెలిపారు. అలా చేసినపుడే మన యొక్క విలువ పెరుగుతుంది అని తెలిపారు. అనంతరం ఎంపీజే ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ సత్యనారాయణ, సిఐ రవి బాబు, ఎంపీజే సంస్థ అధ్యక్షుడు అజీమ్ హుస్సేన్, మహమ్మద్ ఫైజల్, మహమ్మద్ సిద్ధికి, సయ్యద్ అక్మాల్, అడ్వకేట్స్ అమిరొద్దిన్, సలీం ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి వేడుకల్లో పాల్గొన్న సంగపురం గ్రామ సర్పంచ్ దంపతులు సుజాత సింగిల్ విండో మాజీ అధ్యక్షులు రాముడు



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలం ఉత్తనూర్ గ్రామంలో వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు నిర్వహించారు వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీ శ్రీ ధన్వంతరి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉత్తర ద్వారంలో దర్శనం చేసుకున్న ఐజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షుల సంఘం రాముడు సత్యమని సంకపుర గ్రామ సర్పంచ్ సుజాత రాముడు దంపతులు ఇరువురు కలిసి శ్రీశ్రీశ్రీ ధన్వంతరి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అనంతరం పూజలో పాల్గొన్న వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ పూజారి ఆశీర్వాదాలు అందుకున్నారు. తదనంతరం ఆలయ కమిటీ సభ్యులు వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో భక్తులతో పాటు ప్రజాప్రతినిధులు రాముడన్న సైన్యం సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నో బ్యాగ్ డే ఉత్సవాలు



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నో బ్యాగ్ డే ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుమన్ మహారాజ్ అధ్యక్షతన నో బ్యాక్ డే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ పాఠశాలలో నిర్వహించే పాఠ్యాంశాలు విద్యార్థుల మానసిక పరిపక్వత, ఉల్లాసం, ఆసక్తి, కలిగిస్తాయని, విద్యార్థులు స్కిట్స్, నాటికలు, ఉపన్యాసాలు, పాటలు, కథాలతో అలరించారు. గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని క్విజ్ నిర్వహించడం జరిగింది. గెలుపొందిన విద్యార్థులకు అభినందిస్తూ చాక్లెట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్యాంప్రసాద్, ఎల్లప్ప, రామచంద్రయ్య, రమ దేవి, మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అయిజలో పలు పాఠశాలల్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలను నిర్వహించుకున్న విద్యార్థులు



**అయిజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం అయిజ మున్సిపాలిటీ పరిధిలోని అక్షర ఉన్నత పాఠశాలలో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యు మహేందర్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థులు మేరీమాత, శాంట క్లాస్, దేవదూతల వేషధారణలో ఆకట్టుకున్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ ప్రేమ కరుణ దయతో ఏసుప్రభు ప్రపంచాన్ని జయించాలని ఆయన ప్రతి ఒక్కరికి ఆదర్శమని నేటి యువత పండుగ విశిష్టతను తెలుసుకోవడం లేదని చెప్పారు పండగల విశిష్టతను తెలిపేందుకు సిమ్ క్రిస్టమస్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు పాఠశాలను కార్యక్రమాలు వివాహన ఆనందం నేటి తరానికి పండుగలు విలువను తెలియజేసే ప్రయత్నం గొప్పదని చెప్పారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వెంకటేష్, ప్రతాప్, మాధవి, సునీత ఇతర ఉపాధ్యాయులు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. బ్రైట్ స్టార్ పాఠశాలలో అంబరానంటిన క్రిస్మస్ వేడుకలు : క్రీస్తు జననానికి గుర్తుగా డిసెంబర్ 25వ తారీఖున ప్రపంచ వ్యాప్తంగా వందల కోట్ల మంది ప్రజలు జరుపుకునే సాంస్కృతిక పండుగ ఈ క్రిస్టమస్ పండుగ. దేవుడు మానవ రూపంలో మానవజాతిని కాపాడుటకు దిగివచ్చాడని ప్రధానోపాధ్యాయురాలు జి.పి.ఎస్తేర్ విద్యార్థులకు తెలియజేశారు. క్రీస్తు జనన చిత్రాలను క్రిస్మస్ చెట్టు వంటి వాటితో కూడిన క్రిస్మస్ అలంకరణలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జె పి ఎస్తేరు డైరెక్టర్ పి.దివ్య జ్యోతి ఇతర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.






సూర్య
www.suryaa.com
ఆదివారం
24 డిసెంబర్ 2023

## కొండేరుపాఠశాలలోనో బ్యాగ్ డే



**ఇటిక్యాల మేజర్ న్యూస్ :** అకాడమిక్ క్యాలెండర్ ప్రకారం ప్రతి నెల నాల్గవ శనివారం పాఠశాలలో " నో బ్యాగ్ డే " నిర్వహించాలి. జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం కొండేరు గ్రామపంచాయతీలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నో స్కూల్ బ్యాగ్ డే లో భాగంగా క్షేత్ర సందర్శన చేసి.. విద్యార్థినీ విద్యార్థులకు గ్రామపంచాయతీ యొక్క కార్యకలాపాలు, విధి విధానాలను గురించి విద్యార్థిని, విద్యార్థులకు గ్రామపంచాయతీ కార్యదర్శి మస్తాన్ వలి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా ఖాసీం బాబా, మౌలాలి దర్గా ఉర్సు ఉత్సవాలు



**గద్వాల మేజర్ న్యూస్:** కేటీ దొడ్డి మండలంలోని చింతలకుంట గ్రామంలో సయ్యద్ ఖాద్రి ఖాసీం బాబా, మౌలాలి దర్గా ఉర్సు ఉత్సవాలను శనివారం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని మసీద్ నుంచి గంధం, జెండాలుచేతబూని బ్యాండ్ మేలాల నడుమ ఊరేగింపు నిర్వహించారు. కుల మతాలకు అతీతంగా గ్రామస్తులందరూ దర్గావద్దకుచేరుకొని పూలు, గంధంగీలాఫ్ దర్గాలో సమర్పించి ప్రత్యేక ఫాతేహాలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో పెద్దలు, ముస్లిం మత పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి



**లింగాల, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన లింగాల లోని శ్రీకోదండరామస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలను భక్తిశ్రద్ధలతో శనివారం జరుపుకున్నారు. విద్యుత్ దీప కాంతులతో, పూలతో ఘనంగా ఆలయాన్ని అందంగా అలంకరించారు. ముక్కోటి వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులు ఉత్తర ద్వారం గుండా ఆలయంలో ప్రవేశించి దేవతా మూర్తులను దర్శించుకుని పూజలు చేశారు. ఉత్సాహ విగ్రహాలను అందంగా అలంకరించి పల్లకిలో ఆలయం చుట్టూ భాజాభజంత్రీలతో ప్రదర్శన నిర్వహించి ఉత్తర ద్వారం గుండా ఆలయాల్లోకి తీసుకొని వచ్చారు. మహిళలు కోలాటాలతో అలరించారు. గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. ముక్కోటి దేవతలు శ్రీమహావిష్ణువును దర్శించుకున్న పవిత్రమైన రోజు, కోటి పుణ్యాలకు నెలువైన ముక్కోటి ఏకాదశి, వైకుంఠ ఏకాదశి విశిష్టతను పూజారి రామాచార్యులు భక్తులకు వివరించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన

### ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి



**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కేశంపేట పాత తాండ గ్రామం లో ఆంగోత్ బాల్య నాయక్ 45 సంవత్సరాల వ్యక్తి శనివారం రోజు ఉదయం గుండెపోటుతో అకస్మాత్తుగా మరణించడం జరిగింది. ఈ విషయాన్ని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకుపోగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు సత్యశీల రెడ్డిచే గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా 5000 రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొనడం జరిగింది.

## వైకుంఠ ఏకాదశి దైవ దర్శన చేసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

### ఘనంగా స్వాగతం గజమాలతో సత్కారం





**ఉప్పునుంతల,మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మామిళ్ళపల్లి గ్రామంలో శనివారం వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని లక్ష్మీ నరసింహ ఉత్తర ద్వారం స్వామి వారిని దర్శించుకున్న గౌరవ ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ మండల పార్టీ అధ్యక్షులు కట్ట అనంతరెడ్డి దైవ దర్శనం చేసుకున్నారు వీరికి పార్టీ కార్యకర్తలు ఆలయ పండితులు ఘన స్వాగతం పలికి గజమాలతో సత్కరించారు వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని ఈరోజు ఉదయాన్నే మామిళ్ళపల్లి లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకోవడం జరిగిందని రాష్ట్రంతో పాటు అచ్చంపేట నియోజకవర్గ ప్రజలందరూ అష్ట ఐశ్వర్యాలతో సుఖ సంతోషాలతో పాడి పంటలతో విరజిల్లాలని లక్ష్మీనరసింహ ఉత్తర ద్వారం స్వామి వారిని వేడుకోవడం జరిగిందని వారన్నారు ఈ కార్యక్రమంలో వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు కట్టా అనంతరెడ్డి తిప్పర్తి నరసింహారెడ్డి సర్పంచి అడ్వకేట్ లక్ష్మీనారాయణ నరసింహారావు సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి యువ నాయకులు శేఖర్ గౌడ్ మొగులాలు గౌడ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తొలిమెట్టు కార్యక్రమాన్ని పరిశీలించిన నోడల్ అధికారి జి చంద్రశేఖర్





**ఉప్పునుంతల,మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వెల్టూరు కాంప్లెక్స్ పాఠశాలలను శనివారం ఉప్పునుంతల మండల తొలిమెట్టు నోడల్ అధికారి జి చంద్రశేఖర్ పరిశీలించారు వెల్టూర్ కాంప్లెక్స్ వివిధ పాఠశాలలను పరిశీలించారు. వెల్టూర్ కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలలను తొలిమెట్టులో అమలు చేస్తున్న రికార్డ్స్ ను తెలుగులో గణితంలో ఇంగ్లీషులో వచ్చిన నూతన విధానాలను, కృత్యాలను, సోఫానాల ప్రకారంగా విద్యాబోధనను, నెల నెల విద్యార్థుల ప్రగతిని అంచనావేశ విధానాలను పరిశీలించారు అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో సమాజ భాగస్వామ్యాన్ని నెలకొల్పడానికి తల్లిదండ్రులతో విద్యాభిమానులతో సలహాలు, సూచనలు తీసుకోవాలని, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఎంతో అవసరమని ఎఫ్ఎల్ ఎన్. నోడల్ అధికారి చంద్రశేఖర్ ఉపాధ్యాయులకు సూచించారు. వెల్టూర్ కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల్లో 90 శాతం పైగా రికార్డ్స్ చాలా బాగున్నాయని పిల్లల ప్రగతి బాగుందని, ఇలాగే ముందుకు సాగాలని ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని కాంప్లెక్స్ హెచ్ఎం రవిశేఖర్ ఉపాధ్యాయుల కు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పి రవి శేఖర్ తొలిమెట్టు రిసెర్చ్ పర్సన్ రామస్వామి సిఆర్పి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోనే ఉన్నత శిఖరాలకు

### విద్యార్థులకు నవోదయ గురుకుల స్టడీ మెటీరియల్ పంపిణీ సాఫ్ట్వేర్ ఉద్యోగి ఇమ్మడి సైదులు




**ఉప్పునుంతల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన ఉప్పునుంతల్ల బాలుర ప్రాథమిక పాఠశాల 4వ తరగతి విద్యార్థులకు గురుకుల స్టడీ మెటీరియల్, 5వ తరగతి విద్యార్థులకు నవోదయ స్టడీ మెటీరియల్ లను మహదేవ్ పూర్ గ్రామానికి చెందిన సాఫ్ట్వేర్ ఉద్యోగి ఇమ్మడి సైదులు తన మాతృ మూర్తి సరస్వతమ్మ తో కలిసి శనివారం పంపిణీ చేశారు అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నారాయణ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో దాత సైదులు మాట్లాడుతూ తాను ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకొని ఈ స్థాయికి చేరుకున్న కాబట్టి పే బ్యాక్ టు ది సొసైటీలో భాగంగా పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి ఉపయోగపడే ఈ స్టడీ మెటీరియల్ అందిస్తున్నాను. విద్యార్థులు వీటిని ఉపయోగించుకొని నవోదయ, గురుకుల సీట్లు సాధించి భవిష్యత్తులో గొప్ప స్థాయికి చేరుకొని మీరు కూడా పేద వారికి సహాయం చేయాలని సూచించారు అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ సాఫ్ట్వేర్ ఉద్యోగి సైదులు వారు మాతృమూర్తి సరస్వతమ్మ కు శాలలతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు గాజుల వెంకటేష్, పద్మావతి పిహెచ్డి స్కాలర్ మహదేవ్,కుర్మయ్య, పరిమేష్ విద్యార్థి విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రీయ ఎరువులతోనే అధిక దిగుబడి

### - వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ వెంకట్ కుమార్



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** సేంద్రియ ఎరువులతోనే అధిక దిగుబడులు సాధ్యమని వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ వెంకట్ కుమార్ , డాక్టర్ వెంకటేషన్, డాక్టర్ లక్ష్మణ్ హైరే లు అన్నారు. శనివారం మండల పరిధిలోని బొప్పల్లి గ్రామంలో నామ్( నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చర్ రిసర్చ్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో రైతు దినోత్సవాన్ని ( కిసాన్ దివస్) గ్రామ సర్పంచ్ చింతపరుశరాములు అధ్యక్షతన గ్రామపంచాయతీ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు వ్యవసాయంలో మెలకువలను, భూమిని సారవంతంగా చేసే సేంద్రీయ వ్యవసాయ పద్ధతులను, జీవన ఎరువులపై రైతులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా జీవన ఎరువులు ఏర్పాటు ఎలా వాడాలి వాటి ఉపయోగాలు పశువులు తగ్గిపోయిన ఈ కాలంలో ఎరువుల లభ్యం కొరతవల్ల భూసారం తగ్గిపోతుందని ప్రత్యామ్నాయంగా భూమిలో సూక్ష్మజీవులను పెంచడానికి జీవన ఎరువుల (ట్రై కోడర్ మా) వల్ల లబ్ది చేస్తాయని తెలిపారు. అదేవిధంగా వారు తీసుకువచ్చిన మల్టీ విటమిన్ మొక్కలను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా సేంద్రియ ఎరువులను వాడుతున్న రైతులు సుధాకర్ రెడ్డి అల్వాల బాలచంద్రయ్య బెల్లే రాములు కేసుమూల్లానరసయ్య, చింత పరశురాములు లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింత పరశురాములు, ఏ ఈ ఓ జ్యోతి, పంచాయతీ కార్యదర్శి, వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం గ్రామ రైతులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ప్రతిభ పురస్కారానికి శ్రవణ్ కుమార్ ఎంపిక



**లింగాల, మేజర్ న్యూస్ :** నల్లమల ప్రాంతంలోని మారుమూల గిరిజన ప్రాంతమైన లింగాల మండలంలో సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతూ విద్యాభివృద్ధికి పాటుపడుతూ నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు చేయూతనందిస్తూ అందరికి స్ఫూర్తిగా నిలుస్తున్న సామాజిక కార్యకర్త గద్ద శ్రవణ్ కుమార్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రతిభ పురస్కారానికి ఎంపిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ సాహితీ కళాసేవ ప్రతిభ పురస్కారాలు 2023 లో భాగంగా ఈనెల 28న హైదరాబాదు,చిక్కడపల్లి లోని త్యాగరాయ గానసభ లో నిర్వహించే కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రతిభ పురస్కారం అందుకోనున్నట్లు శ్రవణ్ కుమార్ శనివారం తెలిపారు. బిఏ బిఈడి, యంఏ తెలుగు పూర్తి చేసిన తాను ఒకవైపు ఉద్యోగం కోసం కృషి చేస్తూనే ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. సేవా దృక్పథంతో స్వచ్ఛందంగా నిరుపేద విద్యార్థులకు విద్యా బోధన చేస్తూ విద్యార్థులకు చేయూత అందిస్తున్నానని వెల్లడించారు. 2014 నుండి ఇప్పటి వరకు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా కోచింగ్ ఇవ్వడం ద్వారా 102 మంది విద్యార్థులు వివిధ గురుకుల పాఠశాలలో చదువుతున్నారుని తెలిపారు. విద్యార్థులకు ప్రోత్సహిస్తూ కోచింగ్ సెంటర్లకు వెళ్ళలేని నిరుపేద విద్యార్థులకు ఉచితంగా కోచింగ్ ఇచ్చి వివిధ గురుకుల పాఠశాలలకు విద్యార్థులను పరీక్షలకు సంసిద్ధులను చేస్తున్నానని తెలిపారు. విద్యార్థులకు చదువులో రాణించే విధంగా తోడ్పాటు అందిస్తూనే చదువు మధ్యలో ఆపేసిన వారికి చదువు విలువ తెలియపరచి ఓపెన్ పదవ తరగతి,ఓపెన్ ఇంటర్,ఓపెన్ డిగ్రీలో చేర్పిస్తు సేవా దృక్పథంతో సామాజిక కార్యక్రమాలు చేపడుతున్న శ్రవణ్ కుమార్ కు ప్రతిభ పురస్కారం రావడం పట్ల ఎంఈఓ చంద్రుడు, లింగాల హై స్కూల్ హెచ్ఎం శేఖర్ అభినందించారు.

## ఆలయంలో భగవత్ గీత పారాయణం చేసిన మహిళ భక్తులు



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి వెంకటేశ్వర దేవాలయంలో శనివారం ముక్కోటి ఏకాదశి,గీతా జయంతి సందర్భంగా మహిళలు భక్తి శ్రద్దలతో గీతా పారాయణం చేశారు. దేవాలయంలో భక్తుల మధ్య పారాయణం చదివి భక్తిపారవశ్యం చాటారు. నేడు పాశ్చాత్య సంస్కృతి పోకడలకు అలవాడుపడుతున్న యువతి,యువకులకు భక్తి మార్గం చూపేందుకు ఆలయంలో పారాయణం చేశారు. మనిషి సక్రమైన మార్గం లో నడుచుటకు పారాయణం ఇతోధికంగా ఉపయోగపడుతుందని మహిళలు చెప్పారు. కార్యక్రమం లో రాధిక, కరుణ, హైమవతి ,దేవిక, కల్పన, రజిత, విజిత,జ్యోతి, పద్మావతి తదితరులు ఉన్నారు.

## విస్డం స్కూల్లో అట్టహాసంగా ఫుడ్ ఫెస్టివల్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని విస్డం స్కూల్ లో శనివారం ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల వంటకాలు చేసి తమ ప్రతిభను చాటారు. దీంతో విద్యార్థులు చేసిన వంటకాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ నేపథ్యంలో పాఠశాలలో సందడి వాతావరణం నెలకొంది. విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించినట్లు ప్రిన్సిపల్ ఆంటోనీ తెలిపారు. కార్యక్రమ న్యాయ నిర్ణేతగా ఎస్ బి ఐ బ్యాంక్ మేనేజర్ వ్యవహరించారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం..



వెల్దండ మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామానికి చెందిన మెరుగు పోచమ్మ శుక్రవారం మృతి చెందారు. పోచమ్మ కుటుంబ సభ్యులను గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నారాకట్ల రమేష్ యాదవ్ పరామర్శించి ఓదార్చారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులకు రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు.ఆయన వెంట శ్రీధర్ యాదవ్. జల్లెల్ల వెంకటయ్య. మెరుగు శ్రీను. మెరుగు. వెంకటయ్య. పాల కేంద్రం అధ్యక్షులు రవి తదితరులు ఉన్నారు.

## అయ్యప్ప స్వామి పడి పూజకు లక్ష ఆర్థిక సహాయం చేసిన రావుల..



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** వనపర్తి పట్టణ సమీపంలో ఉన్న అయ్యప్ప స్వామి పడి పూజకు బీఆర్ ఎస్ నేత రావుల చంద్రశేఖర్ రెడ్డి లక్ష ఆర్థిక సహాయం చేసిన్నట్లు శనివారం నందిమల్ల అశోక్ గురు స్వామి చెప్పారు. ప్రతియేడాది లాగా ఈసారి కూడా బీఆర్ ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి లక్ష ఆర్థిక చేశారని ఆయన చెప్పారు. ప్రజలంతా సుఖసంతోషాల ఉండాలని ధర్మశాస్త అయ్యప్పస్వామి మహా మండల పూజకు సహకారం అందించడం ఆత్మసంతృప్తి కలిగిస్తుందని ప్రత్యేక అహ్వానితులుగా పాల్గొంటున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, రావుల చంద్రశేఖర్ రెడ్డిలు చెప్పారని ఆయన తెలిపారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 26 తేదీన నిర్వహించే మండల పూజ కార్యక్రమాన్నికి సహకారం అందించినట్లుగానే ఈ సంవత్సరం కూడా రావుల చంద్రశేఖర్ రెడ్డి లక్ష ఆర్థిక సహకారం ఆలయ కమిటీ అధ్యక్షులు నాగేష్, ప్రధాన కార్యదర్శి ముత్తు గురుస్వాముల కు అందజేసిన్నట్లు నందిమల్ల అశోక్ గురు స్వామి చెప్పారు. అయ్యప్పస్వామి నాకు శక్తి ఇచ్చేవరకు సహకారం అందిస్తానని రావుల చెప్పిన్నట్లు ఆయన చెప్పారు. ఆలయ కమిటీ అధ్యక్షులు నాగేష్ ప్రధాన కార్యదర్శి ముత్తు స్వామి లు మాట్లాడుతూ రావుల గతంలో ఆలయ అభివృద్ధికి రావుల సహకరించారని వారు తెలిపారు. ఆలయ నిర్మాణానికి ప్రభుత్వ నిధులు,తన సొంత నిధులతో ఆలయంలో ఇన్వర్టర్ ఏర్పాటు చేశారని తెలిపారు. రావుల తన తల్లి పేరిట ప్రధాన ముఖద్వారం నిర్మించారని వారు తెలిపారు. అయ్యప్ప ఆలయానికి సహకరిస్తున్న రావులచంద్రశేఖర్ రెడ్డి కుటుంబాన్ని అయ్యప్ప స్వామి ఆయురారోగ్యాలతో, అష్ట అయిశ్వర్యాలతో ఉండే విధంగా ఆశీర్వదించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గట్టువెంకన్న, నాగరాజు, వెంకటే ష్ యాదవ్, బాలరాజు, నక్కవెంకటేష్ గురుస్వాములు తదితరులు ఉన్నారు.

## వైకుంఠ ఏకాదశి సందర్భంగా అయిజ మండలంలోని ఆలయాలలో దర్శించుకున్న ఎమ్మెల్యే విజయుడు

### శ్రీశ్రీశ్రీ ధన్వంతరి వెంకటేశ్వర స్వామి, శ్రీశ్రీశ్రీ స్వయంభు కట్టకింద తిమ్మప్ప స్వామి వారికి పూజలు చేసిన అలంపూర్ శాసనసభ్యులు శ్రీ విజయుడు





**అయిజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తనూర్ గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ ధన్వంతరి వెంకటేశ్వర స్వామి వారిని ఐజ పట్టణ కేంద్రంలో శ్రీశ్రీశ్రీ స్వయంభు కట్టకింద తిమ్మప్ప స్వామి వారిని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించిన అనంతరం, గుడి కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేను శాలువతో సత్కరించారు,ఎమ్మెల్యే మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి సందర్భంగా శనివారం శ్రీశ్రీశ్రీ ధన్వంతర వెంకటేశ్వర స్వామి వారిని, శ్రీశ్రీశ్రీ స్వయంభు కట్టకింద తిమ్మప్ప స్వామి వారిని దర్శించుకోవడం నా అదృష్టకరమని ఇట్టి వైకుంఠ ఏకాదశి కార్యక్రమంలో మా మిత్రులు కూడా నాతోపాటు ఉండటం సంతోషాన్ని కలిగిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అయిజ మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కో- ఆప్షన్ మెంబర్స్, వివిధ గ్రామాల జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్స్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు,మాజీ చైర్మన్, వైస్ చైర్మన్, మాజీ కౌన్సిలర్స్,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ సందర్భంగా దుస్తులను పంపిణీ పంపిణీ చేసిన ఎంపీపీ జడ్పిటిసి



అల్లంపూర్ మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలోని అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఈ నెల 25వ తేదీ క్రిస్మస్ పండుగ సందర్భంగా పేద ప్రజలకు దుస్తులు పంపిణీ చేయాలని ఆదేశాలు రావడంతో శనివారం రోజు అల్లంపూర్ లోని బి ఆర్ ఎస్ ఫంక్షన్ హాల్ లో తాసిల్దార్ మంజుల అధ్యక్షతనలో అల్లంపూర్ ఎంపీపీ బేగం, జడ్పిటిసి శంషాద్ బేగం దుస్తులను పంపిణీ చేశారు. ముందుగా సమావేశంలో కేకును పాస్టర్ల ఆధ్వర్యంలో కట్ చేసి ఘనంగా సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్లంపూర్ ఉండవెల్లి మానవపాడు ఎర్రవల్లి మండలాలకు చెందిన క్రిస్టియన్లకు వారి వారి పాస్టర్ల ఆధ్వర్యంలో ప్రభుత్వం ఉచితంగా అందజేసిన దుస్తులను అందజేశామన్నారు. క్రిస్టియన్ పేద ప్రజలకు దుస్తులను అందజేయడం ఒక వరమని తెలిపారు. నాలుగు మండలాలకు సంబంధించిన క్రిస్టియన్లకు 500 దుస్తులను అందజేశామన్నారు. అల్లంపూర్ నియోజకవర్గానికి ప్రభుత్వం నుండి 1000 దుస్తులు రావడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం క్రిస్టియన్ల అభివృద్ధి కొరకు ప్రత్యేకంగా శ్రద్ధ చూపుతోందని పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందజేయడమే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేయమన్నారు. అన్ని కులాల వారు అభివృద్ధి చెందాలంటే కేవలం ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని తెలిపారు. ఈనెల 25వ తేదీన క్రిస్మస్ వేడుకల సందర్భంగా ప్రతి ఒక్కరు ఘనంగా పండుగను జరుపుకోవాలని ప్రతి క్రిస్టియన్ కుటుంబానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పేద క్రిస్టియన్ ప్రజలకు అన్నదానము కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఇస్మాయిల్ గోకారి ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉండవెల్లి తాసిల్దార్ వెంకట్రావు ,మానవపాడు తాసిల్దార్ మహమ్మద్ జుబేర్ మొహనుద్దీన్ ,ఎర్రవల్లి ఆర్ ఐ సుదర్శన్, కాంగ్రెస్ నాయకులు ఉండవెల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపాల్, మహేష్ గౌడ్ ,సిపిఐ నాయకుడు పెద్దబాబు, రామకృష్ణ ,నరసింహ ,ఎల్లన్న ,ర్యాలంపాడు మైనార్టీ మండల అధ్యక్షుడు శాలు, మాజీ జెడ్పిటిసి మద్దిలేటి, రమేష్ నాయుడు ,జిల్లెలపాడు నాయుడు, రవి ప్రకాష్, ఈశ్వరయ్య, మధుబాబు, బాబు పాస్టర్లు ఏ బి పి శాంసన్ అనక్, ఎలీషా ,తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు గురుకుల విద్యార్థి ఎంపిక





**లింగాల,మేజర్ న్యూస్:** మారుమూల గిరిజన ప్రాంతమైన లింగాల మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల,కళాశాల ఇంటర్ బైపసి ఫస్టియర్ విద్యార్థి నంద కిషోర్ 67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి అండర్ 17 బాలుర విభాగం కబడ్డీ పోటీల్లో ప్రావీణ్యం కనబరుచుతూ జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ బాలస్వామి శనివారం తెలిపారు. హనుమకొండలో జరిగిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో ఉమ్మడి మహబూబ్ నగర్ నల్గొండ జిల్లాల జట్ల మధ్య జరిగిన హోరాహోరీ ఫైనల్ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా జట్టు మొదటి స్థానంలో నిలిచే విధంగా కీలక పాత్ర పోషించి అతను జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. కబడ్డీ క్రీడలో నైపుణ్యాన్ని ప్రదర్శించిన నందకిషోర్ కామారెడ్డి జిల్లాలో జనవరిలో జరిగే స్కూల్ గేమ్స్ జాతీయస్థాయి కబడ్డీ పోటీలలో తెలంగాణ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహిస్తూ ఆడనున్నట్లు వెల్లడించారు. మెరుగైన రీతిలో ప్రతిభ కనబరుచుతూ జాతీయ క్రీడలకు ఎంపిక కావడం పట్ల జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి పాండు, జిల్లా ఎస్ పి సి సెక్రటరీ ప్రసాద్ గౌడ్, జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల రీజనల్ స్పోర్ట్స్ ఆఫీసర్ పిడి వెంకటేశ్వర్లు, పాఠశాల అధ్యాపక బృందం తదితరులు హర్షం వ్యక్తం చేసినట్లు ప్రిన్సిపాల్ బాలస్వామి తెలిపారు.

# ఆపన్నులకు అండగా జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్

**-కడ్తాల్ మండలంలో 9మంది మృతుల కుటుంబాలకు రూ.45వేల ఆర్థిక సహాయం -జిల్లా పరిషత్ నిధులతో మండల అభివృద్ధికి కృషిచేస్తూనే తన కుమారుడి జ్ఞాపకార్థంగా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేదలు, ఆపదలో ఉన్నవారికి లక్షలాది రూపాయల ఆర్థిక సహాయం**

**-మానవ సేవే మాధవసేవ అన్న తలంపుతో ముందుకు సాగుతున్న జడ్పిటిసి దశరథ్‌నాయక్ స్థానికుల జేజేలు**



కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 23): ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో నూతన మండలంగా ఏర్పాటైన కడ్తాల్ సమగ్రాభివృద్ధికి రంగారెడ్డి జిల్లాపరిషత్ నిధులతో శాయశక్తులా కృషిచేస్తున్న కడ్తాల్ జడ్పిటిసి, రంగారెడ్డి జిల్లాపరిషత్ గ్రామీణాభివృద్ధిశాఖ స్టాండింగ్ కమిటి సభ్యులు జర్పుల దశరథ్‌నాయక్ తన కుమారుడు జర్పుల రాధాకృష్ణ పేరిట చారిటబుల్ ట్రస్ట్‌ను ఏర్పాటుచేసి ఆపన్నులకు అండగా నిలుస్తున్నారు. ప్రజాప్రతినిధి అంటే కేవలం ఓట్ల సమయంలోనే ప్రజల వద్దకు రావడం కాదని, జడ్పిటిసి దశరథ్‌నాయక్‌ను స్ఫూర్తిగా తీసుకొని ప్రజల కష్ట సుఖాల్లో అనునిత్యం భాగస్థులైనప్పుడే ప్రజాప్రతినిధుల పదవులకు నిజమైన సార్ధకత చేకూరుతుందని ఆయనను దగ్గరుండి చూసినవారు పేర్కొంటున్నారు. మానవ సేవే మాధవ సేవ అన్న తలంపుతో ముందుకు సాగుతున్న దశరథ్‌నాయక్ కడ్తాల్ మండలంతో పాటు ఉమ్మడి కల్వకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాలు, తాండాల్లో నిరుపేదలకు ఎలాంటి ఆపద వచ్చినా అండగా తానున్నానంటూ తోచినవిధంగా చేయూతనందించి ఆదుకునేందుకు ముందుకు వస్తున్న తీరుకు స్థానికులంతా ఆయనకు జేజేలు పలుకుతున్నారు. ఈ మేరకు గత రెండేళ్ళ కాలంగా కడ్తాల్ మండలంలో వివిధ కారణాలతో చనిపోయిన కుటుంబాలను ఆయన పరామర్శించి ఆర్థిక సహాయం అందించి ఆదుకుంటున్నారు. ఈనేపథ్యంలో ఇటీవలే మైసిగండి గ్రామానికి చెందిన సోని, సక్రు, పవన్, అచామి నాజీలతో పాటు మండల పరిధిలోని ముద్విన్ గ్రామంలో మృతిచెందిన దోనాదుల మల్లయ్య, కావటి వెంకమ్మ, ఎక్వాయి పల్లి గ్రామంలో మృతిచెందిన దొడ్లపాటి రాములమ్మ, గోవిందాయపల్లిలో మృతిచెందిన ప్రసాద్ 9మంది కుటుంబాలను



శనివారం సింగిల్‌విండో చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్‌గుప్త, కర్కల్‌పహాడ్ ఎంపిటిసి, ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా కార్యదర్శి పాత్లావత్ లచ్చిరాంనాయక్, మక్తమాధారం సర్పంచ్ ముదివెంటి సులోచనసాయిలు, మండల రైతుసమన్వయసమితి అధ్యక్షులు జోగు వీరయ్య, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి జడ్పిటిసి దశరథ్‌నాయక్ పరామర్శించారు. ఈ సందర్భంగా తనవంతు సహాయంగా జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఒక్కో కుటుంబానికి 5వేల రూపాయల చొప్పున మొత్తం 45వేల రూపాయలను జడ్పిటిసి దశరథ్‌నాయక్ అందజేశారు. అదే విధంగా కడ్తాల్ ఉప సర్పంచ్ రామకృష్ణ ఈరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఇంటి నిర్మాణం కొరకు జడ్పిటిసి 10వేల రూపాయలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వార్ధచింతన లేకుండా ఉన్నంతలో పరులకు సేవలందించాలని ఆపదలో ఉన్నపేదలకు తోచినవిధంగా ఆర్థిక సహకారం అందించడంతో పాటు ఆపన్నులకు అండగా నిలుస్తున్నట్లు తెలిపారు. పేదలకు ఎలాంటి కష్టం వచ్చినా అన్ని వేళల్లో ఆదుకునేందుకు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయసమితి సభ్యులు బాచిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సాలార్‌పూర్ ఎంపిటిసి ప్రియారమేష్ , సర్పంచులు రామావత్ తులసిరామ్ నాయక్, యాదయ్య, సింగిల్‌విండో డైరెక్టర్ సేవ్యానాయక్, రైతు కోఆర్డినేటర్ మంగళపల్లి నర్సింహ్మా , మాజీ ఎంపిటిసి చక్రి, మాజీ సర్పంచ్ ఛత్రు, ఉప సర్పంచ్ శారద పాండు, ఆమనగల్లు మార్కెట్‌కమిటి డైరెక్టర్ లాయక్ అలీ, నాయకులు హరియా, పొట్టి శ్రీను, పాండు, రవి, రాజా, శ్రీను, రాజు తదితరులు పాల్గొన్నారు.

# డంప్‌యార్డు ఇబ్బందులపై కలెక్టర్‌కు వినతిపత్రం



గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 23) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గంధంగూడ, బైరాగిగూడ, పీరంచెరువులలో డంప్‌యార్డు కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రముఖ సామాజిక కార్యకర్త, వైస్ ప్రెసిడెంట్ ఏసీఎఫ్–బిజేఎంసీ అయిన పీసరి వినయ్ రెడ్డి, తిరుమలా హిల్స్ రెసిడెంట్ వంశీలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం రంగారెడ్డి అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి గంధంగూడ, బైరాగిగూడ, పీరంచెరువు గ్రామాలలో నివసిస్తున్న వేల కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించడం జరిగింది. ఈ మేరకు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ముఖ్యంగా గంధంగూడలోని పాత డంపు యార్డ్ పూర్తిగా క్లీన్ చేయకుండా వదిలేయడం మూలంగా, ఆ చెత్త అంతా పేరుకు పోవడంతో ఈ చుట్టుప్రక్కల గ్రామాలలోని భూగర్భ జలాలు పూర్తిగా పొల్యూట్ అవడం వలన ప్రజలు వీటిని తమ నిత్యావసరాలకు వాడుటకు పనికిరాకుండా పోయాయి అని తెలియచేసి వీలైనంత తొందరగా ఈ డంపుయార్డ్ పూర్తిగా తొలగించి, ఈ ప్రాంతాన్ని గ్రామ ప్రజలకు ఉపయోగపడే విధంగా స్టేడియం, పార్క్‌లను అభివృద్ధి చేయాలని కోరడం జరిగింది. ఈ డంపింగ్ యార్డ్ నుండి వచ్చే వాయు కాలుష్యంలతో గ్రామాల ప్రజలు శ్వాస సంబంధిత ఆరోగ్య సమస్మలు ఎదుర్కొంటున్నారని, వేసవి కాలంలో ఈ ప్రాంతంలో వున్న ప్లాస్టిక్ వ్యర్థాలు ఎండవేడికి కాలి విపరీతమైన పొగ రావడం మూలంగా, చుట్టుప్రక్కల వంలాది కుటుంబాలు చాలా ఇబ్బంది పడుతున్నారని తెలియజేశారు. ఈ డంపింగ్ యార్డ్ వల్ల వస్తున్న వాము, జల కాలుష్యం వల్ల, దుర్వాసన పెరిగి ఈగలు దోమలు కూడా విపరీతంగా పెరిగిపోయి చుట్టుప్రక్కల నివసిస్తున్న వేల కుటుంబాలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజే యడం జరిగింది. ఈ సందర్భంగా ప్రతిమా సింగ్ సానుకూలంగా స్పందించి, ఒక నెల రోజుల సమయంలో ఈ డంపింగ్ యార్డ్ సమస్యలకు సంపూర్ణ పరిష్కారానికి అవసరమైన చర్యలు తోసుకుంటామని, ముందస్తు చర్యగా ఈ ప్రాంతానికి కాపింగ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. చాలా సంవత్సరాలుగా డంపింగ్ యార్డ్ మూలంగా ఈ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కరించేందుకు కృషి చేస్తున్న పీసరి వినయ్ రెడ్డికి ఈ గ్రామాలలో, కాలనీలో ఉంటున్న ప్రజలు అభినందనలు తెలిపారు.

గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 23) :

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7వ డివిజన్ రాధా నగర్ కాలనీ హనుమాన్ దేవాలయంలో గురు స్వామి పూర్ణ చంద్రా రెడ్డి శ్రీ అయ్యప్ప స్వామి వారి మహాపడి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్, కార్పొరేటర్‌పద్మావతి పాపయ్య యాదవ్‌లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ గౌడ్, విజయ్ సేనా రెడ్డి, రవికాంత్, సురేందర్, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## బీజేఎంసీలో ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 23) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్, కార్పొరేషన్ అధికారులతో కలిసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. మేయర్ బిజేఎంసీ బుర్ర మహేందర్ గౌడ్ . మేయర్ మాట్లాడుతూ.. పలు అభివృద్ధి పనులకు, పెండింగ్ పనులకు సంబంధించి వీధి దీపాల నిర్వహణ, రోడ్డు పనులు, యుజిడి లైన్, కమ్యూనిటీ హాల్స్, శానిటేషన్, ప్రాపర్టీ టాక్స్, తదితర విషయాల గురించి చర్చించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ బి.శరత్ చంద్ర, కార్పొరేటర్లు చంద్రశేఖర్, రవిందర్ రెడ్డి, ప్రశాంత్ నాయక్, అస్లం బిన్ అబ్దుల్లా, ఎం.రాము, సాగర్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు వెంకట్ రెడ్డి, మాలకి రత్నం, జగదీశ్, ఈఈ శివానంద, డిఈ యాదయ్య, ఏఈఈ రాజ్ కుమార్, మేనేజర్ వేణు గోపాల్ రెడ్డి, అకౌంట్స్ ఆఫిసర్ కృష్ణయ్య, టౌన్ ప్లానింగ్ అధికారులు సాంబయ్య, విజయ లక్ష్మి, ఆర్ఓ నిర్మల, శానిటేషన్ హెల్త్ ఇన్స్పెక్టర్ నరేష్, గోకరి సురేష్ గౌడ్, పాండు, పాపయ్య యాదవ్, నాగరాజు, సయ్యద్ ఖాజ, గోపాల్ ముదిరాజ్, వెంకటేష్, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

## శానిటేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ కమీషనర్ బి.శరత్ చంద్ర



గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 23) : శానిటేషన్ పనులను ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రజారోగ్యాలను కాపాడాలని శనివారం ఉదయం 19, 20 వ వార్డులలో శానిటేషన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. డోర్ టు డోర్ చెత్త సేకరణ 100 చేయాలని, ప్రజలు కూడా ఇంటినుంచి వచ్చే చెత్తను రోడ్లపై పడకేయకుండా బాధ్యతతో చెత్త ఆటోకి ఇచ్చి సహకరించాలన్నారు. శానిటరీ జవాన్లు డోర్ టు డోర్ చెత్త సేకరణపై దృష్టి సారిస్తే చెత్త రోడ్ల పైకి రాదని వారికి వివరించారు. 20వ వార్డు కార్పొరేటర్ సాగర్ గౌడ్ పలు సమస్యలను అనాగా వీధి విక్రయధారుల మార్కెట్ సమస్య, ప్రభుత్వ పాఠశాలలో సమస్యలను, సీసీ రోడ్డు సమస్యలను కమీషనర్‌కి తెలియజేయగా వాటిని త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్, శానిటరీ జవాన్లు, స్వచ్ఛ ఆటో డ్రైవర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## గుమ్మడవెల్లి పాఠశాలకు దాతలు విరాళం



కందుకూరు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 23): కందుకూరు మండలం గుమ్మడవెల్లి ప్రాథమికోన్నత పాఠశాలకు దాతలు భారీ విరాళం అందించారు. దాత బండారి అలివేలు పాఠశాల విద్యార్థులకు వాటర్ ఫిల్టర్, ల్యాప్ టాప్, ప్రొజెక్టర్, సీసీ కెమెరా, స్పోర్ట్స్ డ్రస్సులు శనివారం అందించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గౌర ప్రభాకర్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విద్యా అభివృద్ధికి దాతలు సహకారాన్ని అందించడం అభినందనీయమని అన్నారు. పాఠశాల తరపున దాత అలివేలుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ జీవిత మహేందర్, పంచాయతీ సెక్రటరీ శివ, గ్రామపెద్దలు, ప్రధానోపాధ్యాయులు ఎం ధర్మ నాయక్, ఉపాధ్యాయులు శ్రీకాంత్, విజయదుర్గ, రాధిక, అంగన్వాడిటీచర్స్ శ్రీకాంత, జహంగీర్ బి తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలనకు పకడ్బందీ చర్యలు అవసరం

## అధికారుల సమీక్షలో కొడంగల్ తహసీల్దార్ బి.విజయ్‌కుమార్



కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబరు 23): మాదక ద్రవ్యాల నిర్మూలనకు పకడ్బందీ చర్యలు అవసరమని తహసీల్దార్ బి.విజయ్‌కుమార్ అన్నారు. డ్రగ్స్, గంజాయి, గుడుంబా తదితర మాదక ద్రవ్యాల వాడకం అరికట్టే అంశంపై శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో పోలీసు, ఎక్సైజ్, మున్సిపల్, ఎంపీడీవో, విద్యాశాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎవరిని ఉపేక్షించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మాదక ద్రవ్యాల రవాణాపై గట్టి నిఘా అవసరమని, మాదక ద్రవ్యాలు సాగు చేయడం, రవాణా, అమ్మకాలపై మరింత గట్టి నిఘా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాలలు, కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించి యువతను, విద్యార్థులను కాపాడటం మనందరి సామాజిక బాధ్యత అన్నారు. మత్తు పదార్థాలతో ఆరోగ్యానికి తీవ్రమైన హాని కలిగిస్తాయని, మాదక ద్రవ్యాల వినియోగం ఒక మానసిక రుగ్మత అని, వాటికి బానిసలై నిండు జీవితాన్ని బలి చేసుకోకుండా, విద్యార్థి దశ నుంచి అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. సమావేశంలో కొడంగల్ సీఐ ఎ.రాములు, మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, డిప్యూటి తహసీల్దార్ శివకుమార్, ఎంఈవో రాంరెడ్డి, పోలీసు, ఎక్సైజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## పదవి ఉన్నా లేకున్నా పేదలకు అండగా నిలుస్తా - ప్రతాప్ సింగారం సర్పంచ్ వంగూరి శివశంకర్

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(డిసెంబర్ 23) : ఎవరు ఎన్ని కుట్రలు చేసిన తనకు పదవి ఉన్న లేకున్నా పేదలకు అండగానిలుస్తానని ప్రతాప్ సింగారం సర్పంచ్ వంగూరి శివశంకర్ తెలిపారు. ఘట్‌కేసర్ మండలం ప్రతాప్ సింగారం గ్రామ సభ సర్పంచ్ అధ్యక్షతన శనివారం గ్రామ పంచాయతీ కార్యలయంలో జరిగింది. ఈ సందర్భంగా కృష్ణా చేసిన వెంచర్ బాధితులు, గ్రామస్తులు, గతకొన్ని రోజుల క్రితం గ్రామంలోని 378 సర్వేనంబర్‌లో కూల్చివేతల పై గ్రామస్తులు ప్రశ్నించారు. దానికి సర్పంచ్ స్పందించి మాట్లాడుతూ దళితులకు ఇచ్చిన భూములలో పట్టాదారులు ఇండ్లు నిర్మించుకుంటే వాటిని రెవెన్యూ అధికారులు ఎలా కూలుస్తారని ప్రశ్నించారు. అంతేకాకుండా గతకొన్ని సంవత్సరాల క్రితం లే అవుట్ చేస్తు అందులో నిరుపేదలు ప్లాట్లు కొనుగోలు చేశారని వారిని కట్టుకోకుండా అధికారులు కూల్చివేయడం ఏమిటని మండిపడ్డారు. గ్రామంలో అంబేద్కర్ విగ్రహం నుండి ప్రభుత్వ భూమి సర్వేనంబర్ 378 ఉంటుందని, రెవెన్యూ అధికారులు ముందు అంబేద్కర్ విగ్రహం నుండి కూల్చివేతలు చేయాలని డిమాండ్ చేశారు. బాధితులు అధైర్య



పడవద్దని, తను సర్పంచ్‌గా ఉన్నా లేకున్నా మీకు అండగానిలుస్తామని చెప్పారు. కొంత మంది నాయకుల ఒత్తిడితోనే రెవెన్యూ అధికారులు ఇట్టి నిర్మాణాలు కూల్చివేశారని, ఇలాంటి చర్యలు సరైనవి కావని అన్నారు. గ్రామస్తులు పలు సమస్యలను సభదృష్టికి తీసుకవచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్ బాబు, వార్డు సభ్యులు బండిరాల లలిత, బండిరాల భార్గవి, గ్యార సుధాకర్, బిల్ కలెక్టర్లు సుమన్, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## యంనంపేట్ శ్రీ బునీల సమేత రంగనాయక వెంకటేశ్వర స్వామి ఆలయంలో పలువురి నాయకులు ప్రత్యేక పూజలు





ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(డిసెంబర్ 23) : పోచారం మున్సిపాలిటీ పరిధి యంనంపేట్ శ్రీ బునీల సమేత రంగనాయక వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఉదయం నుండి భక్తుల దైవ దర్శణానికి బారులు తీరారు. ఈ మేరకు జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ టిపిసిసి ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, పోచారం మున్సిపాలిటీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, కమిషనర్ వేమన్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

## నేడు విద్యుత్ ఉపకేంద్రం వద్ద మరమ్మత్తులు నిలిపివేత

వికారాబాద్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 23)ః

వికారాబాద్ పట్టణ విద్యుత్ ఉపకేంద్రంలో అత్యవసర మరమ్మత్తుల పనులు నిలిపివేసినట్లు డిఈ సంజీవ్ తెలిపారు. నేడు యాదవిధిగా విద్యుత్ కొనసాగుతుందని ఒక ప్రకటనలో తెలిపారు.

## వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి





తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 23)ః తాండూరు మండలం అంతారం గ్రామపంచాయతీ అనుబంధ గ్రామమైన దస్తగిరి పేటలో వెలిసిన శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో శనివారం ముక్కోటి ఏకాదశి పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్న తాండూర్ శాసనసభ్యులు బి. మనోహర్ రెడ్డి. ముక్కోటి ఏకాదశి సందర్భంగా దస్తగిరి పేట లో వెలిసిన శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. ఎమ్మెల్యేకి గుడి అర్చకులు సాగువానంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంపత్ కుమార్, పెదేముల్ వైస్ ఎంపీపీ మధులత శ్రీనివాస్ చారి, మున్సిపల్ చైర్మన్ స్వప్న పరమాల్, కౌన్సిలర్ ప్రభాకర్ గౌడ్, మాజీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్, బాల్ రెడ్డి పాల్గొన్నారు.

## తిరుపతిలో స్వామివారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కౌన్సిలర్



కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబరు 23): ముక్కోటి ఏకాదశి సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానంలో శనివారం జరిగిన పూజా కార్యక్రమాల్లో కొడంగల్ మున్సిపల్ 2వ వార్డు కౌన్సిలర్ మధుసూదన్‌యాదవ్ పాల్గొన్నారు. ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారికి పూజలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

# చట్టాలపై అవగాహన అవసరం

## కొడంగల్ మున్సిఫ్ కోర్టు ప్రథమ శ్రేణి న్యాయమూర్తి బి.శ్రీరామ్



కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్ ( డిసెంబరు 23): ప్రజలకు చట్టాలపై అవగాహన అవసరమని కొడంగల్ మున్సిఫ్ కోర్టు ప్రథమ శ్రేణి న్యాయమూర్తి బి.శ్రీరామ్ అన్నారు. శనివారం కొడంగల్ మండల పరిధిలోని అన్నారం, టేకుల్‌కోడ్ గ్రామాల్లో నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సుల్లో న్యాయమూర్తి బి.శ్రీరామ్ బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాలు, మహిళలపై లైంగిక వేధింపులు, లింగ నిర్ధారణ, ఆర్థిక నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు గ్రామాల్లో న్యాయ విజ్ఞాన సదస్సులతో ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా ఆయా గ్రామాల్లో రైతులను సన్మానించారు. కార్యక్రమంలో న్యాయవాదులు బస్వరాజ్, ఏవీ.ఆనంద్, వెంకటయ్య, రవినాయక్, రాములు, రమేశ్, అన్నారం, టేకుల్‌కోడ్ గ్రామాల సర్పంచ్‌లు టి.అనితాపకీరప్ప, బి.గుండప్ప, గ్రామస్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జీవితంపై విరక్తి చెందిన వ్యక్తి మృతి



మోమిన్‌పేట్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 23)ః బీఈడీ డీఎస్ సి పూర్తి చేసి ప్రభుత్వ ఉద్యోగం రాక జీవితంపై విరక్తి చెంది కుటుంబాన్ని పోషింప లేక ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మోమిన్ పెట్ మండల పరిధిలో చోటుచేసు కుంది. సంఘటనకు సంబంధించిన పోలీసులు తెలిపిన వివరణ ప్రకారం మండల పరిధిలోని కేసారం గ్రామానికి గుజ్జల చంద్రయ్య (36) గత కొంత కాలంగా మద్యానికి బానిసై ప్రతి రోజు తాగేవాడు. శనివారం మోమిన్‌పేట్‌లోని దుర్గా వైన్స్ ముందు మద్యం తాగిపడి పోయాడు. స్థానికులు పోలీస్‌లకు సమాచారం ఇవ్వడంతో స్థానిక ఆసుపత్రికి తరలించగా అతను మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. ఈ మేరకు మృతుని భార్య వనజ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విట్టల్ రెడ్డి తెలిపారు.

బోడుప్పల్ నగరపాలక సంస్థ 21 డివిజన్ కార్పొరేటర్ భూక్య సుమన్ కమిషనర్ వేణుగోపాల్ రెడ్డిని కలిసి డివిజన్ పరిధిలో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించి పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.

ఫీర్జాదిగూడ, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 23)ః



## లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



**కోయిలకొండ మేజర్ న్యూస్:** వైకుంఠ ఏకాదశి సందర్భంగా మండల కేంద్రంలో ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా లక్ష్మీ నరసింహ స్వామిని సర్పంచ్ కృష్ణయ్య కుటుంబ సభ్యులతో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామాలలో ఉన్న దేవాలయాలలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో, పూజారి రఘురామ చారి, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# కన్నీటి నయనాలతో నివాళి



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** చిన్నంబావి మండల పరిధిలోని వెలగొండ గ్రామంలో శుక్రవారం నాడు వరికోత మిషన్లో.. చిక్కుకొని శ్రీరంగాపురం మండలం జానంపేట గ్రామానికి చెందిన నరేష్ దుర్మరణం చెందడం జరిగింది. ఇట్టి విషయం మండల నాయకులు వనపర్తి గౌరవ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి మరియు మాజీ మంత్రివర్యులు జిల్లెల చిన్నా రెడ్డి దృష్టికి తీసుకుపోగా మరణించిన కుటుంబానికి ప్రగాడా సానుభూతిలి తెలియజేయడం జరిగింది. మరియు తక్షణమే ఆర్థిక సాయం చేయవలసిందిగా ఎమ్మెల్యే మేఘా రెడ్డి మరియు మాజీ మంత్రివర్యులు చిన్నారెడ్డి శ్రీ రంగాపూర్ మండల నాయకులను ఆదేశించడం జరిగింది. మరణించిన కుటుంబానికి శ్రీరంగాపూర్ మండల అధ్యక్షులు బి రాములు యాదవ్ మండల నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పూలమాలలతో నివాళులర్పించి... జానంపేట గ్రామ నాయకులు నరసింహ గారి మరియు లివిజయకుమార్ చేతులు మీదుగా నాయకులు ఉమర్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు రాజు యాదవ్ కలిసి 10000 వేలు తక్షణ సహాయం క్రింద అందించడం జరిగింది. మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని...,ప్రభుత్వం తరఫున మృతుని కుటుంబాన్ని ఆదుకుంటామని కాంగ్రెస్ నాయకులు హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో శ్రీ రంగాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ నాయుడు, శ్రీరంగాపూర్ మండల ఎస్సీ సెల్ ప్రధానకార్యదర్శి జె ఆశన్న, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు గంగాధర్, శ్రీరంగాపూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కుమ్మరి గోవిందు,లి గ్రామ ఉపాధ్యక్షుడు రామరాజు, గ్రామ ప్రధాన కార్యదర్శి మద్దిలేటి, మరియు నాయకులు పురుషోత్తంతోలి పాటుఅందరు నాయకులు పాల్గొని మృతుదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించడం జరిగింది.

## కట్టెల డీసీఎం పట్టివేత కేసు నమోదు



దామరగిద్ద మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మెట్టుగడ్డ ఆంజనేయ ఆలయం సమీపంలో శనివారం మధ్యాహ్నం పారెస్ట్ అధికారులు మద్దూరు నుండి అక్రమంగా రాయచూర్ కు తరలిస్తున్న కట్టెల డీసీఎం ను పట్టుకొని కేసు నమోదు చేసి స్టేషన్ కు తరలించినట్లు ఫారెస్ట్ అధికారులు లక్ష్మణ్ నాయక్ ,నిలేష్ సిబ్బంది తెలిపారు.

## తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న దేవరకద్ర ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు



కౌకుంట్ల మేజర్ న్యూస్: వైకుంఠ ఏకాదశి సందర్భంగా తమ కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

**- అంబేద్కర్ ప్రజా భవన్ లో ప్రజావాణి ప్రారంభం**

**- నేను పాలకుని కాదు మీ సేవకుని**

**- అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**




**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** నియోజకవర్గంలోని ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకొని పరిష్కరించేందుకే అంబేద్కర్ ప్రజా భవన్ లో ప్రతి శనివారం వివిధ శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించడం జరుగుతుందని డీసీసీ అధ్యక్షుడు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. శనివారం అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ ప్రజా భవన్ లో ప్రజావాణినీ ప్రారంభించి ప్రజల నుంచి నేరుగా ప్రజా సమస్యల ఫిర్యాదులు స్వీకరించారు అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు క్యాంప్ ఆఫీస్ పేరును అంబేద్కర్ ప్రజా భవన్ గా మార్చుకోవడం జరిగిందన్నారు. ప్రతి శనివారం ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను సంబంధించిన శాఖ అధికారులతో ప్రజావాణిలోని చర్చించి సమస్య పరిష్కారానికి సాధ్యమైనంతవరకు కృషి చేస్తానన్నారు. నేను పాలకుని కాదు మీ సేవకుని అని మీరిచ్చిన అవకాశాన్ని వమ్ము చేయకుండా ప్రజల రుణం తీర్చుకుంటానని హామీ ఇచ్చారు. దళారులు పైరవీ కారులు ప్రమేయం లేకుండా బాధితులు తమ సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. వచ్చిన ఫిర్యాదులను ఆన్లైన్లో ఎంట్రీ చేసి దరఖాస్తు పైన విచారణ ఎంతవరకు వచ్చింది అనే అంశం నేరుగా ఫిర్యాదుదారులకు చేరవేస్తామని సూచించారు. ముఖ్యమంత్రి ప్రజా ప్రభుత్వం అంటూ నామకరణం చేశారు. పారదర్శకంగా ప్రజాపాలన కొనసాగిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. వివిధ దూర ప్రాంతాల నుంచి ప్రజావాణికి వచ్చిన ప్రజలకు వారి ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మధ్యాహ్నం భోజనం సౌకర్యం కూడా వచ్చే వారం నుంచి అమలు చేస్తామన్నారు. ప్రజావాణిలో భాగంగా మొదటి దరఖాస్తు మన్ననూరు బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో అనుమానాస్పదంగా మృతి చెందిన విద్యార్థి నిఖిత కుటుంబానికి ఔట్సోర్సింగ్ విధానంలో ఉద్యోగ అవకాశం కల్పిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరసయ్య యాదవ్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు న్యాయవాది రాజేందర్, అమ్రాబాద్ ఎంపీపీ శ్రీనివాసులు కౌన్సిలర్ గౌరీ శంకర్ తదితరులు ఉన్నారు.

# ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న ఎమ్మెల్యే మేఘా రెడ్డి..

**వనపర్తి పట్టణంలో తెల్లవారు జామున వెంకటేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే..**





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** వనపర్తి జిల్లా కేంద్రం లోని వెంకటేశ్వర దేవాలయంలో శనివారం సతీసమేతంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. శనివారం వనపర్తి పట్టణంలో ని వెంకటేశ్వర దేవాలయంలో వైకుంఠ ఏకదశిని పురష్కరించుకుని ఎమ్మెల్యే మేఘారెడ్డి సతీసమేతంగా ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. ఎమ్మెల్యే సతీమణి శారదా రెడ్డి ఉత్తర ద్వారానికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉత్తర ద్వారా ప్రవేశ కార్యక్రమం చేసిన అనంతరం ఎమ్మెల్యే ఆలయంలోని స్వామి వారిని దర్శనం చేసుకున్నారు. ప్రత్యేక ఆసనం పై కొలువైన వెంకటేశ్వర స్వామికి దంపతులిద్దరు కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు చేశారు. ఆతర్వాత పండితులు ఆశీర్వచన కార్యక్రమం నిర్వహించి వేదమంత్రాలతో దీవించారు. ఎమ్మెల్యే తీర్థప్రసాదాలు స్వీకరించి పట్టణ వాసులకు వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్, కౌన్సిలర్లు బ్రహ్మం, సుజాత మధు, చీర్ల సత్యం, విభూది నారాయణ, కాంగ్రెస్ నాయకులు పెద్దలు గొల్ల వెంకటయ్య, శ్రీనివాస్ గౌడు, లక్కాకుల సతీష్ కుమార్, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ స్వయంకృషితో ఎదగాలి.... కాంగ్రెస్ రాష్ట నాయకుడు ఆశాదీప్ రెడ్డి....





ప్రతి ఒక్కరూ స్వయంకృషితో ఎదగాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ఆశాదిత్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని తాండ్ర గ్రామానికి చెందిన వెంకటయ్య శ్రీశైలం ప్రధాన రహదారి కొండారెడ్డిపల్లి చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన టీ హోటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆశాదీప్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కొబ్బరికాయ కొట్టి రూబ్బెన్ కట్ చేసి ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత సమయాన్ని వృధా చేయకుండా స్వయం ఉపాధి ఎంచుకొని ఎదగాలని సూచించారు, అనంతరం టీ తాగి బోని చేశారు, వ్యాపారం దిగ్విజయంగా సాగాలని కోరారు, ఈ కార్యక్రమంలో అశోక్, మహేష్, పరశురాములు, బాలస్వామి, లాలు, కృష్ణయ్య, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

